# ఇదేనా బ్రతుకు?

## శ్రీమతి జె. రుక్మిణి

శివరామ్ మున్సిపల్ ఆఫీసులో గుమాస్తా అతను ప్రవేశించి పనిలో నాలుగేండ్లయింది పెండ్లి అయిన మరో మాసములో చేరాడు "మీ ఆయనకు ఏమిటే పని" అని సీత మేనమామ అంటే "మున్సిపల్ ఆఫీసులో పని" అంది పాపము అమాయకురాలు ఆమెకేమి తెలుసు పైగా చిరునవ్వును నడపించింది పెదవులమీద పోనీ, మంచిచెడ్డలు ఆ మేనమామ చెప్పినా బాగుండిపోయేది "దానికేం! బంగారమంటి వుద్యోగం మార్పులు మన్నూ వుండవు హాయిగా ఒకచోటపడి వుండవచ్చు అదిమటుక్కూ తీసిపోయిందా! లోకలు గవర్నమెంటు" అన్నాడు ఆయన

సీత కాపురానికివచ్చి మూడేళ్ళయింది ఆమె యిద్దరు ముగ్గుర్ని చూచింది వారు శివరామ్‌పనిచేసే ఆఫీసులోనే గుమాస్తాలు ఏదో ఒకటి ఫనిష్‌మెంట్ అనుభవిస్తూవుండేవారు అటువంటివే తనభర్తకు మధ్య మధ్య వస్తూ వచ్చాయి ఒకసారి, శివరామ్ సెలవు పెడితే దానిని మంజూరు చేయక పదిరోజులు జీతము ఆపుచేశారు శివరామ్‌ని "నువ్వు ముందు ఎందుకు సెలవు చీటి పంపలేదన్నారు నువ్వు నిజంగా నీ భార్య తీసుకువచ్చుటకు వెళ్ళావని నమ్మకము ఏమిటన్నారు నువ్వు సెలవు చీటీలో వ్రాసిన వూరే వెళ్లావని రుజువు ఏమిటన్నారు నువ్వు తెనాలి ప్లాటుఫారం మీద కనబడ్డావు అని బసవలింగయ్య చెప్పాడు అన్నాడు ఆఫీసరు "చివరకు ఏదోవిధంగా సెలవు మంజూరు చేశాము అని పదిరోజుల తరువాత జీతము యిచ్చారు శివరామ్‌కు ఇదంతా సీతకు చాల ఆశ్చర్యము వేసింది" ఖర్మం కాలిపోకపోతే ఒక వూరు వెళ్ళవలసినవారు మధ్య దారిలో వున్న వూళ్లలో కారులోనో, నడుస్తూనో, ప్లాటుఫారంమీదో, రిక్షాలోనో, కాఫీ హోటలులోనో కనబడరు" ఆమెకు యిదంతా ఒక గొడవగానే వుంది తన మేనమామ యిటువంటి ఆఫీసును ఎలా పొగడాడు అనుకుంది ఆమెకు మొదట యిలాంటి ఆఫీసని ఏమి తెలుసు ఇటువంటి గొడవలుగల కచేరి అనుకుంటే, ఏదో ఎలాగైనా నయానో, భయానో, ఆ గుమాస్తాలోనుంచి మాన్పించి యుండేది ముందు చేరకుండానే చూచేది. మీవారి వుద్యోగం యిలాంటిదమ్మా! అనే చెప్పేమనిషి ఒకరువున్నా బాగుండేది అనుభవమయి అవగాహన చేసుకున్న తరువాత మున్సిపాలిటీ నౌకరీ అంటే తెలుసుకుంది శివరామ్ చెప్పే సంగతులును గురించి మున్సిపాలిటి నౌకరీ మానుకొనమని కోరింది తన భర్తను రెండు మూడు సార్లు

* * *

ఆనాడు సాయంత్రము శివరామ్ యింటికి చాల ఆలస్యంగా వచ్చాడు. చాల విసుగ్గావున్నాడు ఆమె అన్నం వడ్డించేసరికి చాల కసురుకున్నాడు అన్నం చల్లారిందన్నాడు రాళ్లురప్పలు ఉన్నాయ్ అన్నాడు కూర ఆమె ముఖమల్లే వుందన్నాడు ఇంకా ఏమిటేమిటో వికారంగా మాట్లాడాడు ఇదంతా చూసి సీత గ్రహించుకున్నది కచ్చేరి వ్యవహారాలే కారణమయివుంటాయి అని వూహించింది శివరామ్ అలాగా ఏదో తిని వెళ్లి పడుకున్నాడు ఆమెకూడ నాలుగు మెతుకులు తిని శివరామ్‌వద్దకు చేరింది అతను ఆదో మాదిరిగా వున్నాడు కళ్లుమూసుకుని అయోమయంగా పడుకునివున్నాడు అప్పుడే సినిమా వదిలిపెట్టారు రోడ్డువెంబడి జనం కబుర్లు చెప్పుకుంటూ వెడుతున్నారు నిత్యము సంసారములో జరిగే సంఘటనలునోరుమూసుకుని పడివున్నాయ్ వాళ్ల మనస్సుల్లో తనభర్తను లేపి సంగతి ఏమిటో తెలుసుకుందామనుకుంది

"ఏమండీ! మిమ్మల్నే" అంది ఆమె


వినపాముల సీతారామయ్యా అండ్ కో.,
పార్కు రోడ్డు :: విజయవాడ.
గుంటూరు బ్రాంచి :: రైలుపేట, గుంటూరు.
ఏజన్సీలు : ఒంగోలు - చీరాల - బాపట్ల - పొన్నూరు - తెనాలి - నర్సారావుపేట - మార్కాపురం - ఏలూరు - రాజమండ్రి
"పెట్టర్", "పెట్టర్-ఫీల్డింగ్" ఇంజన్లు, "కిర్లోస్కార్" పంపులు, చెఱకుగానుగలు, "కిర్లోస్కార్-బ్రష్" మోటారు పంపుసెట్లు.
సేల్సు - సర్వీసు గ్యారంటీ,
—: డిస్ట్రిబ్యూటర్లు —
కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు.



నారసింహ లేహ్యము


బంగారు చేర్చబడినది హమేము, నిక్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 12 అ
పి సి ఏ &కంపెని "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి-నెల్లూరు జిల్లా

"ఎవరది?" అన్నాడు శివరామ్ వులిక్కిపడి

"నేనేనండి"

"ఏం?"

"అలావున్నా రేమండీ?"

"ఏంలేదులే"

"కాదండీ చెప్పండి" అని చాల వినయంగా అడిగింది ఆమె వినయానికి చెప్పాలా? వద్దా! కాని మరొకటి అనుకున్నాడు తన కష్టసుఖాలు చెప్పటానికి మరెవ్వరున్నారు? దగ్గరవున్న దిఆమె చెప్పదామనుకున్నాడు కిటికీలోనుంచి తొంగి చూచాడు బైట ఎలక్ట్రిక్ లైటుకాంతి ప్రాకారాలు దాటి ఆకుల సందుగుండా చెదరివచ్చి గోడప్రక్కనున్న వేపదుంగను గట్టిగా కౌగలించుకుంది

"ఇదిగో సీతా! విను మనము వచ్చి యీ యింట్లో ప్రవేశించి మూడేళ్లయింది అదుగో ఆ దుంగను చూడు అదొక బాధ అనుభవించింది అదే బాధ నేను అనుభవిస్తున్నా మే మిద్దరము స్నేహితులమే మాకు చాల పోలికలున్నాయ్ తెలుసా?"

"పోలిక ఏమిటండి"

"పోలిక చాల పోలికవుంది ఆ వేపచెట్టు అడవిలో పుట్టి, అడవిలో పెరిగితే బావుండిపోయేది దాని జీవితము హాయిగా సుఖంగా వెళ్ళిపోయేది కాని పిచ్చిది తెలియకో, ఖర్మం చాలకో యీ దొడ్లో పుట్టింది అప్పుడే దాని జీవితాన్ని నాశనము చేసుకుంది ఒకనిదగ్గర హాయిగా బ్రతుకుదామని వచ్చి, అతనికి బానిస అయింది ఈ మూడేళ్లలో అవసరము వున్నప్పుడల్లా యజమాని దాని కొమ్మలు నఱుకుట చూశాం ఆఖరికి సంబంధంలేని పెత్తనంలేని కంపెనీవాళ్లు వచ్చి ఎలక్ట్రిక్ తీగలకు అడ్డవచ్చిందని రెండునెలల క్రిందట నఱికిపోయారు ఇప్పుడు మొదలంటానఱికొడుయజమాని అంతేనాపని"

సీతకు అతను చెప్పినమాటల్లో ఏమీ అర్థం కాలా! చెట్టుకు తనకు పోలిక ఏమిటి అది పూర్తిగా తెలుసుకోవాలనుకుంది ఆ సంబంధం ఏమిటో అడిగింది

"ఇదిగో విను సీత! విను ఆఫీసు విషయాలు నీవు కొంచెం అవగాహన చేసుకున్నావనుకుంటాను నేను ఆఫీసులో ప్రవేశించి నాలుగేళ్ళయింది నాలుగేళ్ళలో జరిగిన సంగతి యిది ఒక కౌన్సిలరు వారికి చాటుగా ఇన్ఫర్మేషన్ ఆఫీసరుకు తెలియకుండా యివ్వలేదని ఏదో లేనిపోని పెటీషనుపెట్టి ఆఫీసరును వెంబడించి ఒక సంవత్సరము ఇంక్రిమెంట్ ఆపు చేయించాడు మరొకసారి మరొక ఫనిష్మెంట్ యిచ్చారు మున్సిపాలిటీ నౌకరీ అంటే యిప్పుడు అవగాహన అయింది కౌన్సిలరుకు వంగివంగి సలాము చేయాలి అధికారములోవున్న పార్టీకి చెయ్యెత్తి, తలవంచి, అడుగులకు మడుగు లొత్తాలి వ్యతిరేకపుపార్టీ యిది సహించలేక గవర్నమెంటుకు పిటీషను పెడితే వుద్యోగం వూడుతుంది కొందరు ఎదురుగుండానే అనవలసినమాటలు అనిపోతారు కొందరు కాగితంమీద చేస్తారు గుమాస్తా, ఆఫీసరుకు అటు కౌన్సిలర్లుకు వ్యతిరేక మవుతాడు కొద్దికాలములో ఎదోఒక నెపము పెట్టి మొదలంట నఱికినటుల యింటికి పొమ్మంటారు కాబట్టి ఈనాడు ఆ చెట్టుకు నాకు భేదములేకుండా ఒకటే ఫనిష్మెంట్ అనుభవిస్తున్నాము" అన్నాడు శివరామ్

సీత యిదంతా విని చాల సంతోషించింది ఆమెకు దుఃఖము రాలా! భర్తకు ధైర్యాన్ని పురికొల్పింది శాంతిని కూర్చింది కిటికీలోనుంచి ఆ చెట్టును చూపెమన్నది గోడప్రక్కన హాయిగా ఆ చెట్టు "ఇదేనా బ్రతుకు" అంటూ పడివున్నది ఎలక్ట్రిక్ కాంతి మంచి ధైర్యాన్ని శాంతిని కూర్చుంది దానికి. అంతే అదే. ★

